,రెండు విద్యుత్తు రైళ్లకు అనుమతిరైల్వేజంక్షన్ (గుంతకల్లు), న్యూస్‌టుడే: గుంతకల్లు నుంచి గుత్తి, అనంతపురం, ధర్మవరం మీదుగా బెంగళూరు వరకు విద్యుత్తు లోకోల సహాయంతో రెండు రైళ్లను నడపడానికి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారని సంబంధిత అధికారులు తెలిపారు. బెంగళూరు నుంచి భువనేశ్వర్ వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, యశ్వంతపూర్ నుంచి కాచిగూడ వెళ్లే యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు త్వరలో విద్యుత్తు ఇంజన్లను అటాచ్ చేసి నడపనున్నట్లు పేర్కొన్నారు. ధర్మవరం-బెంగళూరు మధ్య విద్యుదీకరణ పనులు పూర్తి కావచ్చాయని చెప్పారు. త్వరలో ఈ రైళ్లు బెంగుళూరు-గుంతకల్లు మధ్య విద్యుత్తు లోకోల సహాయంతో ప్రయాణిస్తాయన్నారు. విద్యుత్తు రైళ్లను నడపడానికి డీజిల్ డ్రైవర్లను అంచెల వారీగా శిక్షణ కోసం విజయవాడలోని ట్రాక్షన్ శిక్షణ కేంద్రానికి పంపుతున్నట్లు అధికారులు వివరించారు.

---